# 14

# చింతింపకుండుటకు గల మరో నాలుగు కారణాలు

## (మత్తయి 6:30-34)

చింతించడం విశ్వవ్యాపితమైన బాధ. ఏనాడయినా చింతించినవారు ఉంటే వారు చేతులెత్తండి అంటే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ చేతులెత్తుతారు.[1] హెరాల్డ్ హజిలిప్ ఈ ఉపమానమును తెలియజేస్తున్నారు:

> ... గెర్ట్రూడ్ అనే యవ్వనస్థురాలు చాలా అందంగా ఉండేది. కాని పుట్టుకలోనే అంధురాలు ఆమె. ఆమె కళ్ళకు ఆపరేషన్ జరిగి ఆమెకు చూపువచ్చిన తరువాత రెండు విషయాలు ఆమెకు ఆశ్చర్యం కలిగించాయి. ఆమె ఊహించిన దానికంటే ప్రకృతి చాలా అందంగా కనిపించింది. రెండవది, ఆమె అనుకున్న దానికంటే ఎక్కువ విచారంగా మనుష్యులు కనిపించారు.[2]

చింతించుట విషయంలో మనమందరమూ అపరాధులమే. కాని దీని గురించి మనం ఏంచేయగలం? మనం చింతింపకుండుటకు ఏడు కారణాలు. మత్తయి 6:25-34లో ఇయ్యబడ్డాయని మునుపటి పాఠం యొక్క ప్రారంభంలో మనం నేర్చుకున్నాం. వీటిలో మూడి ంటిని గురించి యిదివరకే చూశాం. మనం చింతింపకూడదు. ఎందుకంటే ...

క్రీస్తు అనుచరులకు చింతించుట *తగదు.*
దేవుని పిల్లలముగా చింతించుట *అసంబద్ధము.*
చింతించుట *నిష్ప్రయోజనము.* మనము మంచిగా యుండుటకు
యిది దోహదపడదు. అలాగే మన మానసిక,
ఆత్మీయ, శారీరిక ఆరోగ్యానికి యిది హానికరం కూడాను.

మనం ఎక్కడ ఆగామో అక్కడికినుండి తిరిగి మొదలు పెడదాం. చింతింపకుండుటకు గల మరో నాలుగు కారణాలను చూద్దాము.

### చింతించుట అవమానమే! (6:31, 32)

**పరలోకపు తండ్రి లేడా?**

మునుపటి పాఠములో 30వ వచనపు మొదటి భాగాన్ని చూశాము. కొద్ది సేపు ఈ వచనాన్ని ప్రక్కన బెట్టి తరువాత వచనాలను గమనించుదాం. మనం చెప్పుకున్న ప్రకారం, చింతించుట *అవమానకరమే!* ఇది దేవునికి అవమానకరము. చింతిస్తున్నామంటే మనకు పరలోకపు తండ్రి లేడని అర్థం. 31 మరియు 32 వచనాల్లో ప్రభువు ఈలాగు చెప్తున్నారు,

కాబట్టి ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు.[3] ఇవన్నియూ మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును.

"అన్యజనులు" అని చెప్పున్నప్పుడు, మిమ్ములను మీరు యూదునిగా, ప్రభువు బోధిస్తున్నప్పుడు మీరిక్కడ ఉన్నట్టుగా భావించండి. "అన్యజనులు" అన్న పదం జాతి బేధం కన్నా *మతపర బేధాన్ని* తెలియజేస్తుంది.[4] అనేకమంది అన్యజనులు నిజ దేవునియందు నమ్మికయుంచలేదు.[5] ఈ యూద మతేతరులు పరలోకమందున్న ప్రేమామయుడైన తండ్రిని గురించిన జ్ఞానం లేక ఆయనతో సరయిన సంబంధం లేక వారికున్న సమయాన్నంతా ఆహారపానీయములు, దుస్తులను వెదుక్కోవడంలోనే సరిపుచ్చుతారు. వీటి విషయమై విచారపడుతూ, నిద్రలేక, చింతిస్తూ ఉంటారు. ఈ లోక విషయాలను అనుసరించుటతోనే వారి సమయాన్ని వృథా చేసుకుంటుంటారు.

**పరలోకమందున్న ప్రేమామయుడైన తండ్రి!**

ఈ రోజున మీరు, నేను వారివలె ఉండకూడదని యేసు చెప్తున్నాడు. ఆయన ఈ మాటలు చెప్పిన తరువాత, "ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును" (7, 8 వచనాలు పోల్చి చూడు) అని అంటున్నారు. దేవుని కన్ను అన్నిటిని చూస్తుందని తెలియజేయడానికి పూర్వము చర్చి గోడలపై ఒక పెద్ద కన్ను పెయిటింగును గీసేవారు (యోబు 34:21 చూడు).[6] చిన్న పిల్లలు ఆ పెద్ద కన్నును చూచి భయపడేవారని అనేకమంది చెప్పారు. దేవుని ప్రేమించువారికి, ఆయన చిత్తం చేయుటకు కష్టపడువారికి, అన్నిటిని చూచే దేవుడు, అన్నిటిని ఎరిగిన దేవుడు అనే భావన భయమును కలిగించదు కాని ఆదరణను కలిగించును. మన యొక్క అవసరాలు ఎరిగిన దేవుడు, వాటిని సరిపూర్తిగా నెరవేర్చు దేవుడు మనలను ఎంతగానో ప్రేమించే తండ్రి మనకు ఉన్నాడు. "దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులైయుండుడి. *ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి*" (1 పేతురు 5:6, 7; నొక్కి చెప్పింది నాది) అని పేతురు తెలియజేస్తున్నాడు.

## చింతించుట అనుచితము! (6:33)

**ఆజ్ఞ**

చింతింపకుండుటకు గల మరో కారణం. చింత *అనుచితము*. మన జీవితంలో అనవసరమైనవాటికి ప్రాధాన్యమిస్తున్నామని యిది తెలియజేస్తుంది. మనం ఏం చేయకూడదన్న విషయాన్ని ప్రభువు తెలియజేస్తున్నాడు. ఆహారము మరియు దుస్తుల విషయంలో ఉద్రేకముగా వాటివెంటే పడకూడదు. మనం దేన్ని వెంబడించాలన్న విషయాన్ని 33వ వచనంలో ఆయన తెలియజేస్తున్నాడు: "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి. అప్పుడవన్నియి మీకనుగ్రహింపబడును."

ఈ ప్రసంగంలో ఈ మాటకంటె ముందు "రాజ్యము" మరియు "నీతి" అన్న మాటలు ఎన్నోమార్లు ఉపయోగించబడ్డాయి.[7] "రాజ్యము" అని ప్రభువు చెప్పినప్పుడు ఆయన మాటలు

వింటున్న యూదుల దృష్టిలో యిది పాత నిబంధనలోని వాగ్దానం చేయబడిన మెస్సీయ రాజ్యము. అనేక శతాబ్దాల తరబడి వారు ఎదురు చూస్తున్న రాజ్యము యిది. ఆఖరికి రాజ్యము సమీపించియున్నదని ప్రభువు చెప్పారు (4:17). యేసు ప్రభువు మరణించి తిరిగి లేచిన తరువాత వచ్చిన మొదటి పెంతెకొస్తు దినం రోజున రాజ్యము స్థాపించబడింది. అప్పటినుండి ఇది "సంఘముగా"[8] పిలువబడుతుంది. మొదటినుండి ఇన్ని సంవత్సరాల కాలంలో అనేకమంది బోధకులు మత్తయి 6:33 ఆధారంగా సంఘాన్ని క్రైస్తవులు తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని బోధిస్తు వచ్చారు.

"రాజ్యము" అంటే, మనుష్య హృదయంలో దేవుని పరిపాలన అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు. మన వాక్య భాగములో దీనికి తోడుగా "నీతి" అన్న మాట కూడ చేర్చబడింది. కొండమీది ప్రసంగములో "నీతి" మనం నీతియుక్తముగా జీవించడమును సూచిస్తుంది. అంటే దేవుడు మనము ఏ విధంగా జీవించాలని కోరుకుంటున్నాడో ఆ విధంగా జీవించడం. ఈ రెండు విషయాలను క్లుప్తీకరిస్తే, మన జీవితం మరియు హృదయములలో దేవుని కార్యమును జరుగనివ్వడం అన్న విషయం స్పష్టంగా విశదమవుతుంది. 33వ వచనమును మనం యిలాగు కూడ చెప్పవచ్చు – "దేవునికి సంబంధించిన ప్రతి విషయాన్ని[9] మనం ఆలోచనలలో మరియు కార్యములలో మొదటిదానిగా ఎంచాలి."

ఓక్లహోమాలోని మున్నోగిలో వెస్ట్‌సైడ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో నేను బోధిస్తున్నప్పుడు ఫ్లాయ్ స్కాబర్ట్ అను సహోదరుడు ఆ సంఘ పెద్దగా ఉన్నాడు. అతడికి స్కూళ్లకు సరఫరా చేసే వస్తువుల వ్యాపారం ఉండేది. కాని అది అతడి ఆలోచనలలో ఎన్నడూ మొదటి స్థానంలో ఉండేది కాదు. అతడి బల్ల మీద "మొదట దేవుడు, తరువాత పెన్సిల్" అన్న మాట ఉండేది.

మనము వెదకవలసింది "బట్టలను మరియు సరుకులను"[10] కాదు గాని దేవున్ని, ఆయన మంచితనాన్ని! గ్రీకు ప్రతులలో "వెదకుడి" (*zeteo*) అన్న మాట వర్తమానకాలంలో పేర్కొనబడింది. యిది జరుగుతున్న పనిని సూచిస్తుంది. కాబట్టి మన యొక్క అన్వేషణ మరియు వెదుకులాట దేవుని రాజ్యము, ఆయన నీతి గురించినదైయుండవలెను.

**వాగ్దానం**

దేవున్ని, ఆయన సంబంధమైనవాటిని మన జీవితాలలో మొదటి వాటిగా ఎంచితే, మనకు గొప్ప వాగ్దానం చేయబడింది. "అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" (33బి వచనం) అని ప్రభువు చెప్తున్నారు. నేపథ్యాన్ని గమనిస్తే, "అవన్నియూ" అంటే మన కనీస అవసరతలైన ఆహార పానీయములు, దుస్తులు వంటివి.[11] "ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియునన్న" విషయాన్ని (32 వచనం) గుర్తుంచుకోండి. *సర్వ జ్ఞానియైన దేవునికి* మన అవసరతలు అన్నియు తెలుసు. మనలను *ప్రేమించే తండ్రిగా* మనయందు ఆయన జాలిపడతాడు. మనలను *సంరక్షించే తండ్రిగా* మన అవసరతలను ఆయన తీరుస్తాడు. "దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీయులకు 4:19) అని పౌలు ఫిలిప్పీయులకు వ్రాస్తున్నాడు, "యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు" (కీర్తనలు 23:1) అని దావీదువలె మనం చెప్పగలగాలి.

## చింతించుట అభ్యాసయోగ్యమైనది కాదు (6:34)

### రేపటిని గురించి చింతింపకుడి

చింతించుటను గురించిన ఉపదేశమును ముగిస్తూ యేసు 33వ వచనములో మంచి విషయాన్ని చెప్పారు. అయితే దీనికి మరో మాటను ప్రభువు చేర్చుతున్నారు: "రేపటిని[12] గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును; ఏనాటి కీడు[13] ఆనాటికి చాలును" (34 వచనం). మనము చింతింపకుండుటకు తగిన కారణాలను ఎన్నో యేసు యిచ్చారు. కానీ, ఆయనకు మనుష్యుల గురించి ఆయనకు తెలుసు. "అలాగే! నేటి గురించి నేను చింతించను. కానీ రేపటి సంగతి ఏమిటి? రేపు ఎలాంటి విపత్తులు సంభవిస్తాయో రేపు ఏమి జరుగుతుందో ఎవరికి తెలుసు?" అని ఎవరో ఒకరు అంటారని ఆయనకు తెలుసు. రేపటిని గురించి ఏ. టి. రాబర్ట్‌సన్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "భయాలన్నిటిని ప్రక్కకు నెట్టి చింతిస్తున్న ఆత్మ సేదతీరే చివరి విడిది కేంద్రమే రేపు."[14]

ఓక్లహోమాలోని ముస్కోగిలో వెస్ట్‌సైడ్ సంఘంలో నేను పనిచేస్తున్నప్పుడు జో మాలోన్ సువార్త సందేశాలు కొన్నిటిని వరుసగా అందించారు. సహోదరుడు మలేన్ రక్షింపబడక మునుపు వృత్తిపరంగా కార్టూనిష్టుగా పని చేసేవారు. ప్రతి సందేశమును బోర్డుమీద బొమ్మలు వేసి బోధించేవారు. ఒకరోజు ఆయన ఆనాటి ఉదయం "రెండు దొంగల మధ్య సిలువ వేయబడడాన్ని" గురించి మాట్లాడతానన్నారు. యిద్దరు దొంగల మధ్య యేసు సిలువ వేయబడడాన్ని గురించి ఆయన మాట్లాడుతూ కల్వరిలోని మూడు సిలువ బొమ్మలను ఆయన గీశారు. దాన్ని చూపిస్తూ "క్రీస్తు యిద్దరు దొంగల మధ్య సిలువ వేయబడిన విధంగానే మనము ఈ రోజున ఉన్నాం" అని ఆయన వ్రాశాడు. ఒక సిలువ పై "నిన్న" అని మరో సిలువపై "రేపు" అని ఆయన వ్రాశాడు. తరువాత "నిన్న," "రేంపు" అనే "దొంగలు మన జీవితంలోని విలువైన సమయాన్ని, ఆలోచనను, మన శక్తిని దోచేస్తున్నారు" అని ఆయన చెప్పాడు.

గడిచిన కాలంలో మనం చేసిన తప్పులు, చెడ్డపనులు గురించి అలాగే భవిష్యత్తు కాలంలో మనకు ఎదురు కాబోయే తీవ్రపరిస్థితులు, సమస్యల గురించి ఎక్కువగా మనం చింతిస్తుంటాము. గడిచిన వాటి గురించి చింతించడము అన్న విషయంలో పౌలు చక్కని ఉదాహరణను యిస్తున్నాడు. "... వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచూ క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపుకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను" (ఫిలిప్పీయులకు 3:13, 14). రేపటిని గురించి చింతించడమును యేసు మత్తయి 6:34లో ఖండిస్తున్నారు.

యేసు ప్రభువు చెప్తున్న మాటలు మీ భవిష్యత్తు ప్రణాళికను అడ్డగించేది కాదు. మీ వృద్ధాప్యములో మీకు ఉపయోగపడే విషయాలు: మీ కుటుంబ జాగ్రత్తలు మీకు ఏమైనా జరిగితే మీ కుటుంబపు పరిస్థితివంటి ప్రణాళికబద్ద విషయాలను ప్రభువు ఖండించుట లేదు అన్న విషయాన్ని మరోసారి చెబుతున్నాను. మీ భవిష్యత్తును గురించి తగు జాగ్రత్త తీసుకుని, మీ జీవితమును దేవుని హస్తానికి అప్పగించుట నేర్చుకుంటే, మీరు చింతించనక్కరలేదు.

కొద్ది సంవత్సరాల క్రితం నేను ఒక కథను విన్నాను. ఒక యవ్వనస్థుడు ఎంతో కలవరముగా ఉండుట చూచి ఒక పెద్ద వ్యక్తి ఆ యవ్వనస్థుడిని "ఏమైంది?" అని అడిగాడు,

అందుకు అతడు సమాధానమిచ్చాడు, "మరి దీన్ని పరిష్కరించడానికి నీవు చేయవలసినదంతా చేశావా?" అని ఆ పెద్దాయన అన్నాడు. "అన్నీ చేశాను" అని అతను అన్నాడు. తను చేసిన ప్రయత్నాలను అతడిముందు ఏకరువు పెట్టాడు "అన్నీ ప్రయత్నించావా?" అని పెద్దాయన అన్నాడు. "అన్నీ" అని అన్నాడు. "అయితే ఒక పని చేయి. ఈ విషయాన్ని దేవుని హస్తాలకు అప్పగించు" అని అతడు అన్నాడు. ఏ విషయం లోనైనా, ఎప్పుడయినా నేను చింతిస్తుంటే "దీన్ని పరిష్కరించడానికి నేను చేయగలిగినదంతా నేను చేశానా?" అని నన్ను నేను ప్రశ్నించుకుంటాను. పరిష్కారముల జాబితాను మనసులోనే ఒకసారి సరిచూసుకుంటాను. అన్ని ప్రయత్నాలను చేసిన తరువాత, "యిక యిప్పుడు ఈ విషయాన్ని దేవుని హస్తాలకు వదిలివెయ్యాలి" అని నిశ్చయించుకుంటాను.

మనం చింతింపకుండుటకు గల ఆరవ కారణము. చింతించుట అభ్యాస యోగ్యమైనది కాదు. ఎందుకంటె, మనం దేని గురించయితే చింతిస్తున్నామో అది *జరుగక పోవచ్చు*. "జన్మతో చింతాక్రాంతుడనయిన" నేను ఈ విషయంలో సాక్ష్యమియ్యగలను. యూదులలో ఈ మాట ఒక సామెతవలె ఉంది. "రేపటి కీడు గురించి చింతించకండి. ఎందుకంటె ఈ రోజు ఏం జరుగుతుందో మీకు తెలియదు. ఒకవేళ మీరు రేపటి దినమున సజీవులైయుండి యుండకపోవచ్చు. అయినా మీది కాని రేపటి ప్రపంచం గురించి మీరు చింతిస్తున్నారు."[15] ఒకవేళ మీరు దేని గురించి భయపడ్డారో అదే జరిగినా కూడ చింతించడం వలన అది పరిష్కారమవదు. చింతించడం వలన రేపటి కీడు తప్పిపోదు గాని ఈ నాటి శక్తి కరిగిపోతుంది. "రేపటి కీడునుండి ఇది మనలను తప్పించదు. కీడు వచ్చినప్పుడు దానినుండి తప్పించుకోలేని విధంగా యిది చేస్తుందని" ఇయాన్ మెక్లారీన్ తెలియజేస్తున్నాడు.[16]

**ఈనాటి గురించి జాగ్రత్తపడండి**

మనం రేపటి గురించి చింతింపకుండ మరి ఏం చేయాలి? దేవుని సహాయంతో ఈ రోజు గురించి జాగ్రత్తపడాలి. ప్రభుని మాటలను జాగ్రత్తగా గమనించండి, "రేపటిని గురించి చింతింపకుడి, రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును. ఏనాటి కీడు ఆనాటికి చాలును." ఈ వాక్య భాగాన్ని ఆధారం చేసుకుని డోలే మాస్టర్స్ "ఒకసారి ఒక్క రోజు" అన్న ప్రసంగాన్ని చేశాడు. అతని ప్రసంగంలో మూడు అంశములున్నాయి:

1. నీకున్నదంతా ఈ రోజే.
2. నీకు కావల్సింది ఈ రోజే.
3. నీవు చేయదగ్గది ఈ రోజే.[17]

యింకా వివరంగా తెల్పాలంటే, "ఈ రోజు చేయదగిన వాటిని ఈనాడే చేయండి. అప్పుడు మీరు రేపటి సవాళ్ళు ఎంత కష్టమైనా, వాటిని ఎదుర్కొనగలరు. ఏ రోజుకారోజునే జీవించండి"[18] అని మత్తయి 6:34లో యేసు నేర్పిస్తున్నారు. డేల్ కార్నిగి తన పుస్తకం *హౌ టు స్టాప్ వర్రీయింగ్ అండ్ స్టార్ట్ లివింగ్*'లో నీరు బయటకు రాకుండా పటిష్ఠంగా నిర్మించబడిన జలాంతర్గామి గదుల గురించి వివరిస్తున్నాడు. ఒక గదిలో నీరు బయటకు రాకుండా గది నిర్మాణం చేయబడియుంటుంది. దీని ద్వారా అది మొత్తం మునిగిపోకుండా యుంటుంది.

దీనిని ఆయన యిలా అన్వయిస్తున్నారు – మనం "ఈ దినపు నిర్మాణంలోనే జీవించాలి."[19]

ఏ పరిస్థితి అయినా గాని ఆ రోజుకు ఆ రోజున జీవించడం అన్న సలహా చాలా మంచిది. ఆల్కాహాలిక్స్ అనానిమస్ అనువారి సిద్ధాంతం యిదే – ఆ రోజుకు ఆ రోజు జీవించండి. మద్యపానము నుండి విముక్తులైనవారికి "మద్యము లేకుండా నేను రాబోయే యిరవై ముప్పై సంవత్సరాలు జీవించాలా అని అలోచించవద్దు" అని చెబుతారు. యిలా గాక "మద్యం లేకుండా *ఈ రోజు*, యిరవై నాలుగు గంటలు జీవించాలి" అని ఆలోచించమని వారికి చెబుతారు. మరణకర పరిస్థితుల్లోనున్న రోగి తనను చూడడానికి వచ్చిన వారిలో యిలా చెప్పాడట, "మీకు వలెనే నాకు కూడ జీవించడానికి ఈ రోజు ఉంది."[20] "భవిష్యత్తును గురించిన ఒక మంచి విషయమేమంటే, యిది ఒక రోజుకి ఒకసారే వస్తుంది" అని అబ్రహాం లింకన్ అంటున్నాడు.[21]

చింతించడం అభ్యాసయోగ్యమైనది కాదు. చింతించడం వలన మనం రేపటి గురించి సిద్ధపడలేము; అలాగే ఈనాటి సవాళ్ళను పరిష్కరించుకోలేము. దేవుని సహాయముతో మనం ఒకసారికి ఒక్క రోజులోనే జీవించగలము. యేసు క్రీస్తు నిన్న, నేడు ఒక్కటే రీతిగా ఉన్నాడు (హెబ్రీయులకు 13:8) అని హెబ్రీ గ్రంథకర్త పేర్కొంటున్నాడు. యేసు నిన్న మనకు సహాయం చేశారు. ఈ రోజున చేస్తున్నారు. అలాగే తప్పనిసరిగా రేపటి దినమున కూడ సహాయం చేస్తారు. అయితే మనమెందుకు చింతించాలి?

## చింతించుట అవిశ్వాస్యత (6:30)

ఇంతకు ముందు మనం వదిలివేసిన 30వ వచనం చివరి భాగం చింతించుట గురించి యేసు చెప్పిన ఉపదేశమునకు కేంద్రము. మన అధ్యయనానికి ఈ వచనమును వర్తింపజేస్తున్నాను. మనం చింతింపకుండుటకు గల ఏడవ కారణము – చింత అనేది అవిశ్వాస్యత లేక *అల్పవిశ్వాసం*.[22] "చింత అనేది మన అల్పవిశ్వాస్యత యొక్క కార్య రూపము" అని హానార్ట్ ఫోలర్ పేర్కొంటున్నాడు. ఎందుకంటే చింతించేవాడు దేవుని తొందరపడుతున్నాడని యిది తెలియజేస్తుంది.[23] "చింత అనేది నాస్తికవాద కార్యము మరియు యిది దేవునికి అవమానకరమైనది" అని రాబర్ట్. హెచ్. మవున్స్ తెలియజేస్తున్నాడు.[24] చింతించడం "అల్ప విశ్వాసమునకు కార్యరూపం" మరియు ఇది "నాస్తికవాద కార్యరూపము" ఎందుకంటే మనం చింతిస్తున్నా*మంటే,* మనకు దేవుడు లేడనే అర్థము.

### అల్పవిశ్వాసము

ఆహారము, వస్త్రము వంటి కనీస అవసరము మరియు మన జీవితంలో ప్రధానమైన వాటి గురించి చింతించు వారిని యేసు ఏమని పిలుస్తున్నారు? "అల్ప విశ్వాసులారా!" (30బి వచనం). ప్రభువు తన శిష్యులను ఖండించేటప్పుడు లేదా గద్దించేటప్పుడు ఈ మాటన తరచుగా ఉపయోగించేవారు (మత్తయి 14:31; 8:26; 16:8; 17:20 చూడు). యేసు యొక్క శక్తిలో సరైన నమ్మకం లేకయున్న శిష్యులను ప్రభువు మరోసందర్భంలో ఖండిస్తున్నారు. యిక్కడ, చింతించేవారు, తమకు దేవుని కాపుదల, పోషణలో విశ్వాసం లేకపోయినందువలన యేసు చింతాక్రాంతులను ఖండిస్తున్నారు.

తన మాటలు వింటున్న వారికి విశ్వాసం *లేదని* యేసు చెప్పుట లేదు గాని వారికి

అల్పవిశ్వాసం మాత్రమే ఉందని ఆయన చెప్తున్నారు. “నేను నిన్ను విడువను, ఎడబాయను” (హెబ్రీయులకు 13:5బి) అన్న దేవునియందు చింతాక్రాంతులు అల్ప విశ్వాసాన్ని ఉంచుతున్నారు. “నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నాని” (మత్తయి 28:20బి) చెప్పిన యేసునందు వారు అల్ప విశ్వాసాన్ని ఉంచుతున్నారు. “మన బలహీనతలో మనకు సహాయము చేసే” పరిశుద్ధాత్మునియందు (రోమీయులకు 8:26) వారు అల్పవిశ్వాసం ఉంచుతున్నారు. “అమూల్యములను అత్యధికములైన వాగ్దానములు” అన్న (2 పేతురు 1:4) దేవుని వాక్యమందు వారు అల్ప విశ్వాసం ఉంచుతున్నారు – వాగ్దానములు ఈ విధముగా ఉన్నవి:

> యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు (యెషయా 40:31).
>
> “ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను, దీనమనస్సుగలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నాకాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి” (మత్తయి 11:28–30).
>
> “... జీవాహారమును నేనే; నా యొద్దకు వచ్చువాడు ఏమాత్రమును ఆకలిగొనడు నాయందు విశ్వాసముంచువాడు ఎప్పుడును దప్పిగొనడు” (యోహాను 6:35; యోహాను 4:14లో పోల్చు).

దేవుని గొప్ప వాగ్దానాల్లో ఒకటి మన వాక్యభాగంలో కనబడుతుంది:

> “కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును” (33 వచనం).

చింతించడమును “తీవ్రమైన ఆలోచనగా” మనం చెప్పవచ్చు. మనం దీన్ని అలంకరించి, అందముగా మంచిదిగా తయారు చేయవచ్చును. ఏం చేసినా గాని, చింత చింతే! మనకు విశ్వాసం లేకపోతే చింతిస్తాం. విశ్వాసం, చింత ఒకే హృదయములో ఇమిడియుండలేవు. “విచారము, చింతకు ఆరంభమే విశ్వాసమునకు అంతము. నిజ విశ్వాస ఆరంభమే చింతకు ముగింపు” అని జార్జ్ ముల్లర్ తెలియజేస్తున్నాడు.[25]

**విశ్వాసముతో ఎదుగుట**

మన విశ్వాసమును రెండు ప్రాథమిక విధములుగా పెంచుకొనవచ్చును. మొదటిది, దేవుని వాక్యం చేత మన మనస్సు మరియు హృదయమును పవిత్రపరచుకొనడం “వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తుని గూర్చిన మాటవలన కలుగును” అని రోమీయులకు 10:17లో పౌలు చెప్తున్నాడు. రెండవదిగా, దేవుడు ఈ *లోకములో* ఆయన అందిస్తున్న పోషణ పట్ల మన హృదయం, కన్నులు తెరచి ఎరిగియుండాలి. “ఆకాశ పక్షులను చూడుడి,” “అడవి పువ్వులను చూచుడి” అని యేసు అంటున్నారు (మత్తయి 6:26, 28). దేవుడు ఈ భూమి పట్ల తీసుకుంటున్న శ్రద్ధను గమనించండి (మత్తయి 5:45). అలాగే

ఆయన మీ పట్ల తీసుకుంటున్న శ్రద్ధను గమనించండి (రోమీయులకు 8:28 చూడు).

ప్రజలు విశ్వాసులుగా మారడానికి తగినంత విశ్వాసమును కలిగియుంటున్నారు కాని, చింతింపకుండ యుండుటకు తగినంత విశ్వాసాన్ని మాత్రమే కలిగియుండలేకపోతున్నారు అని ఒకరు అన్నారు. ఈ విషయంలో దేవుడు మనకు సహాయం చేయును గాక!

**ముగింపు**

మనం ఎందుకు చింతింపకూడదు? మునుపటి పాఠం మరియు ఈ పాఠములలో తగిన కారణాలను మన వాక్యభాగంనుండి కనుగొన్నాము. మనం చింతింపకూడదు. ఎందుకంటే, చింత అనేది ...

తగనిది మరియు క్షమింపరానిది,
అసంగతమైనది,
నిష్ఫలమైనది మరియు హానికరమైనది,
అవమానకరమైనది,
యుక్తము కానిది లేక అనుచితమైనది,
అభ్యాస యోగ్యమైనది కాదు,
అవిశ్వాసమైనది.

యేసు ప్రభుని బోధ మరోసారి నాలోని తప్పులను బయటపెట్టింది. నేను "జన్మతో చింతాక్రాంతుడను" ఈ రోజు, ఈ వారం, ఈ సంవత్సరం, ఈ జీవితం గురించి నేను ప్రణాళిక వేసుకుంటాను. ప్రణాళికను వేయడంలో తప్పులేదు గాని, నేను వాటి గురించి ఆందోళన పడుతుంటాను. "యిలా జరుగుతుందా లేక అలా జరుగుతుందా? ఒకవేళ నేను అనుకున్నట్టుగా జరుగకపోతే?" ఆ విషయాలను దేవుని హస్తాలకు విడిచిపెట్టడంలో ఎంతో ఆందోళన చెందుతుంటాను. కలత చెందిన తండ్రిలాగ, "నమ్ముచున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుమని" దేవుని వేడుకుంటున్నాను (మార్కు 9:24). నా కోసం ప్రార్థించండి, మీ కోసం నేను ప్రార్థిస్తాను.

---

సూచనలు

[1]ట్రూత్ ఫర్ టుడే అన్న మ్యాగజైన్ ఏ ఖర్చులేకుండా దేశ విదేశాల్లోని బోధకులకు, ఉపదేశకులకు విభిన్న భాషల్లో 140 దేశాలకు పంపబడుతూ ఉంది. [2]Harold Hazelip, *Discipleship,* The 20th Century Sermons Series (Abilene, Tex.: Biblical Research Press, 1977), 63. [3]"ఆశక్తితో వెదకుట" (*epizeteo*) అన్న పదం వెదకుట (*zeteo*) అన్న పదం కంటే శక్తివంతమైనది. దీని ముందు *epi* ("వైపు") పదము చేర్చబడింది. [4]Adapted from R. T. France, *The Gospel According to Matthew,* Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Inter-Varsity Press, 1985), 141. [5]AB అన్న బైబిలులో "అన్యజనులు" అన్న మాటవాడబడింది. [6]మా చిన్నతనంలో "చూస్తుంది" అన్న పాటను పాడేవాళ్ళం. "ఒక కన్ను నిన్ను చూస్తుంది" అన్న అనుపల్లవిని యిందులో ఉండేది. [7]"రాజ్యము" అన్న మాట కొరకు చూడండి, 5:3, 19, 20; 6:10, 13. "నీతి" అన్న మాట కొరకు చూడండి, 5:6, 10, 20; 6:1. [8]"ఈలాగు ప్రార్థించండి" అన్న పాఠములోని "మాదిరికర ప్రార్థన" అన్న అంశములో "రాజ్యమును" గురించిన చర్చ యియ్యబడింది. [9]ఇందులో ప్రభుని సంఘము కూడ ఉంది. [10]Harold Fowler, *Matthew I,* Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1968), 388.

[11]మన వంతు కృషి చేయకుండానే ప్రభువు మన భౌతిక అవసరతలన్నియూ తీరుస్తాడని దీని ఉద్దేశం కాదు. [12]మత్తయి 6వ అధ్యాయంలోనే ధనము (''mammon''; KJV) వ్యక్తీకరించబడింది. ఒక వ్యక్తివలె చెప్పబడింది (24 వచనం). 34వ వచనంలో

భవిష్యత్తు (“రేపు”) వ్యక్తీకరించబడింది. [13]“కీడు” (*kakos*) అను పదమునకు “చెడు, దుష్టత్వము” (KJV) అని అర్థము. 6:34 నేపథ్యముగా, ఏది మనకు కీడు అన్న విషయం స్పష్టమవుతుంది. [14]Archibald Thomas Robertson, *Word Pictures in the New Testament,* vol. 1 (Nashville: Broadman Press, 1930), 59. [15]Quoted in William Barclay, *The Gospel of Matthew,* vol. 1, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 258. [16]Walter B. Knight, *Knight's Treasury of Illustrations* (Grand Rapids, Mich.: W. B. Eerdmans, 1963), 445. [17]Quoted in Maxie D. Dunnam, *The Communicator's Commentary: Galatians, Ephesians, Philippians, Colossians, Philemon*, ed. Lloyd J. Ogilvie (Waco, Tex.: Word Books, 1982), 322. [18]“ఒక్కసారికి ఒక్క రోజే” అన్న పాటను ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. [19]Dale Carnegie, *How to Stop Worrying and Start Living* (New York: Simon and Schuster, 1948), 2. [20]Chris Stinnett, lesson presented at the Eastside church of Christ, Midwest City, Oklahoma, August 10, 2005.

[21]http://www.brainyquote.com/quotes/authors/a/abraham_lincoln.html. [22]మేముంటున్న ప్రాంతంలో, “అవిశ్వాస్యత” అంటే భార్య భర్తతో శృంగార విషయంలో, నమ్మకత్వం లేకుండుట అన్న అర్థంతో వాడుతారు. దీని ప్రాథమిక అర్థం “విశ్వాసం లేకపోవడం.” [23]Fowler, 387. [24]Robert H. Mounce, *Matthew*, New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1991), 61. [25]Knight, 445.